ANDHRA BHOOMI

# ఖుందా?

## కు మళ్లీ 'గండి'!

మార్చి 13: విశాఖ-1 ఉప ఎన్నిక విష
ీ వివాదాల్లో చిక్కుకున్న డిసిసి అధ్య
బాబ్జీ మరోసారి వివాదాన్ని కొనితెచ్చు
స్థానిక ఆర్‌అండ్‌బి అతిధిగృహంలో
కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం
రుడమే గాక, అతిధిగృహం ఆవరణలో
ర్టీ జెండాలు, బేనర్లుకట్టి మరోసారి ఎన్ని
ఉల్లంఘించారంటూ స్థానిక మండల
్యంలో సోమవారం రాస్తారోకో ధర్నాలు
ం సంచలనం రేకెత్తించింది. స్థానిక
ల్ నుండి ఎమ్మార్వో కార్యాలయం
జెండాలతో కార్యకర్తలు ఊరేగింపు జరి
ందర్భంగా మండల దేశంపార్టీ అధ్యక్షు
ుత్యాలనాయుడు మాట్లాడుతూ పర
్య గండి బాబ్జీ తన అధికారాన్ని అడ్డుపె
క్షణం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నా
చారు. విశాఖ ఉప ఎన్నికలో ఈసరికే
ాళను తుపాకీతో బెదిరించి ఎన్నికల్లో
ీ చేసిన పలు ఆరోపణలు ఎదుర్కొం

(మిగతా 2వ పేజీలో)



కళాభారతి ఆడిటోరియంలో సోమవారం సాయంత్రం ఆహూతులను అలరించిన కాకర్లపూడి నీలిమ కూచిపూడి నాట్య విన్యాసం

### ఆహుతులను ఆనంద డోలికల్లో తేలియాడించిన

# నీలిమ కూచిపూడి నృత్య ప్రదర్శన

విశాఖపట్నం (కల్చరల్), మార్చి 13: 'ఆనంద తాండవ మాడె....' అంటూ కూచిపూడి నృత్యాభినయాన్ని రాగమాలిక రాగంలో చక్కని హావ, భావాలతో ప్రదర్శించిన కుమారి కాకర్లపూడి నీలిమ (అమెరికా) ఆహూతుల ప్రశంసల జల్లులందుకుంది. సోమవారం కళాభారతిలో విశాఖ మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమి సారథ్యంలో సాగిన నృత్య ప్రదర్శనలో పలు అంశాలు నయన మనోహరంగా ఉన్నాయి. చిదంబర నటరాజు పంచభూతాల్ని సమ్మేళనపరుస్తూ హృద్యంగా నర్తించిన దృశ్యాన్ని నీలిమ నృత్యాభిమానుల మెప్పునందుకునేలా చేసి భళి అనిపించింది. తొలుత కళాకారిణి భూపాల, హంసధ్వని రాగాల్లో 'తాండవ నృత్యకరే గజానన..' అంటూ గణపతిని ఆవాహన చేసుకుని, రాగమాలికలో జయదేవుని అష్టపదిని ఆవిష్కరించిన తీరు ముచ్చటగొలిపింది. మాధవుడు ఇతర గోపికలతో నృత్యమాడుతుండగా రాధ పడ్డ ఆవేదనను ముఖారవిందంలో ప్రదర్శించిన తీరు మన్ననలందుకుంది. 'రామప్రియ' రాగంలో దేవులపల్లి కృష్ణశాస్త్రి గీతం 'కొలువైతివా రంగసాయి'కి నీలిమ రంగనాధునిపై భక్తిని ప్రగాఢంగా ప్రదర్శించింది. 'కాపీ' రాగంలో ధర్మపురి సుబ్బరాయ అయ్యర్ 'పరులన్నమాట' జావళి, తులసీదాసు భజన్, నారాయణ తీర్థుల తరంగం 'నీలమేఘశరీరా' కార్యక్రమంలో హైలైట్‌గా నిలిచాయి. ఎన్.ఎన్.వి.సత్యభామ వట్టువాంగం నిర్వహించగా బి.వరహాలు గాత్రమందించారు. వయొలిన్‌పై ఎ.సత్యవిశాల్, వేణువుతో టి.అచ్యుతరావు, మృదంగంపై జి.వెంకటరావు సహకరించారు.

కార్యక్రమాన్ని తొలుత ఉడా అధ్యక్షులు పి.ఎస్.ఎన్.రాజు (రవి) ముఖ్య అతిథిగా జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. కూచిపూడి కళాక్షేత్ర విద్యార్థినిగా నీలిమ 1987 నుండి డాక్టర్ వెంపటి చినసత్యం, హరిరామమూర్తి నృత్య నిర్దేశకత్వంలో వందకుపైగా ప్రదర్శనలిచ్చి ఉన్నత శిఖరాలనందుకుందని నిర్వాహకులు తెలిపారు. నగరానికి చెందిన వి.ఎం.డి.ఎ. ఔత్సాహిక యువ కళాకారుల అవార్డు కూరెళ్ల ట్రస్ట్ అవార్డ్ వంటివి పలు సాధించింది. కార్యక్రమంలో కళాభారతి అధ్యక్షులు సి.ఎస్.ఎన్.రాజు, ఎస్.గోపాల శాస్త్రి పాల్గొన్నారు.